RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి67 పేజీలు 04గురువారం21 ఆగస్టు2025



## సీపీ రాధాకృష్ణన్ నామినేషన్

మన సాక్షి గొంతుక డెస్క్ అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సిపి రాధాకృష్ణన్ నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం ప్రధాని మోడీ, కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్కు చీఫ్ ప్రపోజర్గా ప్రధాని మోడీ సంతకం చేశారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సిపి రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు



## మంత్రులను తిరగనివ్వం

మన సాక్షి గొంతుక డెస్క్ 51 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్రెడ్డికి యూరియా ఇచ్చే తెలివి.. ముందుచూపు లేదని మాజీమంత్రి హరీష్ రావువిమర్శించారు.అందాల పోటీలపై పెట్టిన శ్రద్ధ, యూరియా సరఫరాలో లేదన్నారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదన్నారు. మంత్రులను, కాంగ్రెస్ నేతలను తిరగనివ్వం.. ఎక్కడికక్కడా అడ్డుకుంటామని హెచ్చరించారు.వెంటనే రైతులకు సరిపడా యూరియా అందించాలని, లేదంటే ఉద్యమాన్ని తీవ్రం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ ఫెయిల్ అయిందన్నారు.




## నీటి కుంటలో ఆరుగురు చిన్నారులు మృతి

మన సాక్షి గొంతుక డెస్క్ కర్నూలు జిల్లా చిగలి గ్రామంలో బుదవారం విషాద ఘటన చోటు చేసుకుంది. ఈతకొడదామని ఒకరికి ఒకరు అనుకుని కుంటలోకి దిగారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కుంటలో భారీగా నీరు చేరింది. పిల్లలకు లోతు తెలియకపోవడంతో కాళ్లు కిందకు అందక నీటిలో మునిగిపోయారు. కుంటలో ఈతకు దిగి ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల్లో శశికుమార్, కిన్నెర సాయి, సాయి కిరణ్, భీమా, వీరేంద్ర, మహబూబ్ లు ఉన్నారు. తన స్నేహితులు నీటిలో మునిటిపోవడాన్ని చూసిన మరో విద్యార్థి గ్రామంలోకి వెళ్లి ప్రమాదం విషయం తెలిపాడు. ఆరుగురు చిన్నారులు మృతి చెందడంతో చిగలి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# 21 ఏళ్లకే సీఎం..?

## ముఖ్యమంత్రి రేవంత్ సంచలన వ్యాఖ్యలు

మన సాక్షి గొంతుక డెస్క్ శాసనసభకు పోటీ చేసే అభ్యర్థుల వయస్సును 21 ఏళ్లుగా నిర్ణయిస్తే సరిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిఅభిప్రాయపడ్డారు.ఓటు హక్కు పొందడానికి 21 ఏళ్లు నిండాలన్న నిబంధన ఉన్నప్పుడు ఎన్నికల్లో పోటీకి కనీస వయో పరిమితిని 25 ఏళ్లుగా నిర్ణయించారని తెలిపారు. ఆ తర్వాత ఓటు హక్కు పొందడానికి ఉండాల్సిన వయసును మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 18 ఏళ్లకు తగ్గించారని చెప్పారు. పార్లమెంటుకు పోటీకి 25 ఏళ్లు నిండాలన్న నిబంధన ఉన్నా.. శాసనసభకు పోటీ చేయడానికి నిండాల్సిన వయసును 21 ఏళ్లకు తగ్గించాలనిఅభిప్రాయపడ్డారుఇందుకోసం తెలంగాణ శాసనసభ ప్రయత్నిస్తుందని, రాహుల్గాంధీ ప్రధాని అయ్యాక ఈ మేరకు శాసనసభలో తీర్మానం చేస్తామని ప్రకటించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, దేశ సమగ్రత కాపాడేందుకు ప్రాణాలర్పించిన రాజీవ్ గాంధీ దేశ యువతకు స్ఫూర్తి ప్రదాత అని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లకు పునాది వేసింది, దేశానికి కంప్యూటర్ పరిచయం చేసింది, టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది రాజీవ్గాంధీనేనని సీఎం ఈ సందర్భంగా అన్నారు



## యూరియా ఇస్తే మా మద్దతు ఇస్తాం



మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్ర రైతులకు కావాల్సిన రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సెప్టెంబర్ 9 లోపు ఇచ్చిన పార్టీకే ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ మద్దతు ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.రాష్ట్రంలో సీఎం రేవంత్రెడ్డి అసమర్థత వల్లే ఎరువుల కొరత ఏర్పడిందనీ, ప్రతి గ్రామంలో రైతులు క్యూ లైన్లోగంటల తరబడి వేచి ఉండి మరీ కొనుగోలు చేస్తున్నారన్నారు. యూరియాను అక్రమ పద్ధతుల్లో తరలించి కాంగ్రెస్ నాయకులే బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్నారనీ, దీనిపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎరువుల కొరతపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన కోరారు.

## వైర్లు కట్ చేయొద్దు..


### ఎస్పీడీసీఎల్తో కేబుల్ ఆపరేటర్ల చర్చలు



మన సాక్షి గొంతుక డెస్క్ బుధవారం మరోసారి టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీతో కేబుల్ ఆపరేటర్ల జేఏసీ నేతలు చర్చలు జరిపారు.అనంతరం ఈ సమావేశంపై టీజీ ఇంటర్నెట్ ప్రొవైడర్ ప్రెసిడెంట్ సతీష్బాబు మీడియాతో మాట్లాడుతూ.. టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీతో కేబుల్ ఆపరేటర్లు చర్చలు సఫలం అయినట్లు క్లారిటీ ఇచ్చారు. కేబుల్, ఇంటర్నెట్ వైర్లను కట్ చేయొద్దనే డిమాండ్కు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని వెల్లడించారు. రన్నింగ్లో ఉన్న కేబుల్, ఇంటర్నెట్ వైర్లను ఒకే బంచింగ్ విధానంలో తీసుకురావాలని చెప్పినట్లు వెల్లడించారు. నగర సుందరీకరణకు మేము కూడా అంగీకరిస్తామని టీజీ ఇంటర్నెట్ ప్రొవైడర్ ప్రెసిడెంట్ సతీష్బాబు తెలిపారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు





మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, ఆగస్టు 20. రామకృష్ణాపూర్ రాజీవ్ చౌక్ లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పట్టణ అధ్యక్షులు పల్లె రాజు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి మహనీయుడి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టి పి సి సి సభ్యులు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ... భారతదేశ%శీ% ఆధునీకరణ వైపుగా మళ్ళించిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అన్నారు.ఆయన హయాంలో ఐటీ సెక్టార్, యువతకు ఓటు హక్కును 21 సంవత్సరం నుండి 18 సంవత్సరాలకు మార్చి ప్రజాస్వామ్యం లో భాగం చేసారని, టెలికామ్, విద్య, వ్యవసాయ రంగాలలో విప్లవాత్మక మార్పులకు రాజీవ్ గాంధీ ఆధ్యుడని గుర్తు చేశారు.రాజీవ్ గాంధీ విద్యారంగంలో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకువచ్చారని, ఎమ్మెల్యేలు ఎంపీలు ఒక పార్టీ నుండి మరో పార్టీలోకి చేరకుండా ప్రజస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో పార్టీ ఫిరాయింపుల చట్టం తీసుకువచ్చారన్నారు.దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన మహా నాయకుడు అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, రైతులకు పేదవారికి అండగా ఉంటుంటే కక్షపూరితంగా బిజెపి కేంద్రం రైతులకు ఇవ్వాల్సిన రాష్ట్రానికి రావలసిన వాటా అయిన ఎనిమిది లక్షల టన్నుల యూరియా బదులు నాలుగు లక్షల మాత్రమే పంపిణీ చేసి తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి తీవ్ర అన్యాయం చేస్తుందని దుయ్యబట్టారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు . గత రెండు వారాల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ యంత్రాంగము అలెర్టా ఉండి మునిసిపల్ సిబ్బందితో మున్సిపాలిటీలో ఉన్న కల్వర్టులు, కాలువలు, నీటినిల్వ ప్రదేశాలు, ముంపు ప్రాంతాలకు తక్షణ రక్షణ చర్యలను చేపట్టినట్లు ఈ సందర్భంగా గుర్తు చేసారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రెండవ వార్డ్ బింగి లతకి అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ జంగం కళ, గాండ్ల సమ్మయ్య,శ్యామ్ గౌడ్,పుల్లూరి కళ్యాణ్, గోపు రాజం, బత్తుల వేణు, బుడిగే శ్రీను, బొద్దుల ప్రేంసాగర్,కట్ల రమేష్,నేరెళ్ల చంద్రయ్య,జోగుల వెంకటేశ్వర్లు,బోనగిరి రవీందర్,ములుపోజు భాస్కర్,బత్తుల శ్రీనివాస్, రామకృష్ణ,రామ్ సాయి,పందిరి లింగయ్య, బింగిరమేష్,మల్లేష్,కనుకుంట్ల కనకయ్య,మహిళ నాయకురాలు శారద, కమల,లత తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబద్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు గణేష్ చవితి సందర్భంగా నిబంధనలు విరుద్ధంగా డీ.జే లు ఏర్పాటు చేసే వారిపై కఠిన చర్యలు.వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలి.బుధవారం రోజున జిల్లా ఎస్పీ ఆకస్మికంగా ముస్తాబద్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ ల పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని,పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని ఆదేశించారు.గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ వారు రూపొందించిన పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవలని సూచించారు.గణేష్ చవితి సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా డీ.జే లు ఏర్పాటు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,డి.జే యజనులకు కౌన్సెలింగ్ నిర్వహించాలని అవసరం అయితే బైండోవర్ చేయాలని ఆదేశించారు.వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలని అన్నారు.వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని,ప్రజలు కూడా వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.అంతకుముందు గంబీరావుపేట,లింగన్నపేట గ్రామాల మధ్య వరద ప్రవాహం ఎక్కువ ఉండి రాకపోకలకు ఇబ్బంది తలెత్తగా స్థానిక ఎస్.ఐ రమాకాంత్ తో కలసి పరిశీలించి అటు వైపు ఎవరు పోకుండా ఇరువైపులా బారికేడ్లు, సూచిక బొడ్లు ఏర్పాటు చేయాలని,అవసరం మేరకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఎస్పీ వెంట ఎస్.ఐ గణేష్ ,సిబ్బంది ఉన్నారు.

# ఆడబిడ్డలకు అండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు ముస్తాబాద్ మండల కేంద్రంలో రైతు వేదికలో అధికారుల సమక్షంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందిబికాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల పక్షాన ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారుబి ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్ని అమలు చేస్తూ ముఖ్యంగా ఆడబిడ్డలకు న్యాయం చేస్తూ ప్రతి పథకాన్ని ఆడబిడ్డ చేతిలో పెడుతున్న ఏకైక ప్రభుత్వం దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అన్నారుబిఈరోజు మండలంలోని 78 మంది ఆడబిడ్డ కుటుంబాలకు సుమారు 78 లక్షలకు పైగా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉంది అన్నారుబి ప్రజా పాలనలో రేవంతన్న ఆధ్వర్యంలో ప్రతి ఆడబిడ్డకు అండగా ఉంటూ అన్ని పథకాలు అమలు చేస్తున్నాం అన్నారుబిలిఈ కార్యక్రమంలో మండల అధికారులు ఏ ఎం సి చైర్మన్ తలారి రాణి నర్సింలు వైస్ ఛైర్మన్ వెల్ముల రాంరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా కాంగ్రెస్ విద్యార్థి విభాగం నేతలు యువజన కాంగ్రెస్ నేతలు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారుబిబి



# డా: కాయితి శంకర్ ను సన్మానించిన విహెచ్.పి జాతీయకార్యదర్శి కేశవరాజు

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగష్టు 20 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) జగిత్యాల జిల్లా సీనియర్ జర్నలిస్టు డా.కాయితి శంకర్ కు జర్నలిజం విభాగంలో పేద ప్రజల పక్షాన ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధిగా ఉంటు వివిధ కథనాలు రాసినందుకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అంతర్జాతీయ అవార్డులను టొలాసా మెక్సికో అమెరికా యూనివర్సిటీ ఈ నెల 17 న షోలాపూర్ లో యూనివర్సిటీ అధికారులు డాక్టర్ కాయితి శంకర్ కు ప్రధానం చేయగా బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక మాధవ నిలయంలో అఖిల భారత విశ్వహిందూ పరిషత్ జాతీయ కార్యదర్శి ఆకారపు కేశవరావజు డా.కాయితి శంకర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో నిస్వార్థంగా పేద ప్రజలకు సేవ చేసినపుడే గుర్తింపు వస్తుందని ఈ అవార్డు రావడం చాలా గర్వకారణం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకిసంపూర్ణచారి,బెజ్జంకిసుభాష్ విహెచ్ పి జిల్లాసహకార్యదర్శి, బొమ్మెర సత్యం సేవా భారతి జిల్లా ప్రముఖ్ ,జిల్లా సేవా సహ ప్రముఖ్ తదితరులు పాల్గొన్నారు



# నన్నెవరు ఆపేది నడి రోడ్డుపై కేజీలు ట్రాక్టర్ పయనం

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగష్టు 20 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) గొల్లపెల్లి మండల లోతునూర్ నుండి చిల్వాకోడూరు వరకు వేసిన తారు రోడ్డుపై ఇష్టానుసారంగా కేజీ విల్ ట్రాక్టర్ వెళుతున్నారని పలువురు ఆరోపణలు చేస్తున్నారు.ప్రభుత్వం లక్షలు కూడా పెట్టి వేసిన రోడ్డు సంవత్సరం అన్న కాలేదు తారు రోడ్డు పై కేజీ విల్ ట్రాక్టర్ వెళ్లడంతో పగుళ్లు ఏర్పడుతున్నాయని పలు ఆరోపిస్తున్నారు.ఉన్నతా అధికారులు హెచ్చరించినప్పటికీ గ్రామంలోని ట్రాక్టర్ యజమానులకు పట్టింపు లేకపోయింది. ఇంతటితో ఇది వదిలేస్తే రోడ్డు చిత్తడి చిత్తడి అవుతుందని బాటసారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వెలగపూడి శివరాం ప్రసాద్ ఆనారోగ్యంతో మృతి




మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండలం సిరిపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు వెలగపూడి శివరామ్ ప్రసాద్ ఆనారోగ్యంతో మరణించడంతో వారి భౌతికకాయానికి పూల మాలలతో నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు.ఈ పరామర్శలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరావు,మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి,రైతు నాయకులు చావా వేణు బాబు,కూన నరేందర్ రెడ్డి,బొగ్గుల వీరారెడ్డి,చావా హనుమంతరావు,కందుకూరి నాగబాబు తదితరులు పాల్గొన్నారు



# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

షాద్ నగర్. ఆగస్టు 20(మన సాక్షి గొంతుక)ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పలు మండలాల నుంచి అత్యవసర వైద్యం కొరకు ఆర్థిక సహాయం కోరిన లబ్ధిదారుల అభ్యర్థన మేరకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సీఎం సహాయనిధికి సిఫారసు చేయగా, మంజూరైన లోసీలు, చెక్కులను శనివారం షాద్‌నగర్ ఎమ్మెల్సీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు.భూత్పూర్ మండల కరివేన గ్రామానికి చెందిన ఎం. చంద్రశేఖర్ రెడ్డికి 2 లక్షలు, కడ్తాల్ మండల ఎక్కువైపల్లి గ్రామానికి చెందిన జోగు శ్రావణ్‌కు 2 లక్షలు, దేవరగద్రకు చెందిన ఏ. పుష్పలతకు 2 లక్షల 20 వేల రూపాయల లోసీలు మంజూరయ్యాయి. అదేవిధంగా షాద్‌నగర్‌కు చెందిన జైనాబి, శ్రీనివాస కాలనీకి చెందిన కే. అశోక్, పద్మావతి కాలనీకి చెందిన వి. ధరణి దేవి, బూరుగుగడ్డ తండాకు చెందిన మూడవత మంగమ్మ, దేవునిపల్లి గ్రామానికి చెందిన జి. మంజుల, బూర్గుల గ్రామానికి చెందిన లింగారెడ్డిగూడ నరసింహులు, కిషన్‌నగర్‌కు చెందిన కావేటి మంగమ్మలకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ వైస్ ఎంపీపీ మౌనిక హరికృష్ణ గౌడ్, కిషన్‌నగర్ మాజీ సర్పంచ్ శ్రీశైలం యాదవ్, దేవునిపల్లి మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్, బూరుగుగడ్డ విలేజ్ ప్రెసిడెంట్ రవీందర్ నాయక్, దేవునిపల్లి బీఆర్ఎస్ విలేజ్ ప్రెసిడెంట్ యాదయ్య, నాయకులు నగరం శ్రీనివాస్ గౌడ్, జయంత్ రెడ్డి, గోవిందు, మల్లయ్య, సురేష్, మహేష్, కుమ్మరి ప్రశాంత్, మంగలి శివ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు అద్దెకిచ్చే యజమానులు పోలీస్ సూచనలు పాటించాలి.. డీసీపీ శిల్పవల్లి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 20 హైదరాబాద్ నగరంలో నగర భవన యజమానులు పోలీస్ సూచనలు తప్పకుండా పాటించాలని నివాస వాణిజ్య భవనాలు నగరంలో రెంటు కోసం ఇచ్చే ముందు యజమానులు నిబంధనలు పాటించాలని తప్పకుండా అగ్రిమెంట్ చేసుకోవాలని సైబర్ క్రైమ్ డిసిపి శిల్పవల్లి తెలిపారు. రెంటు తీసుకునే వారి పూర్తి వివరాలు ఆధార్ తో సహా అన్ని జిరాక్స్ కాపీలు తీసుకొని అగ్రిమెంట్ చేసుకోవాలని ఆమె సూచించారు ఖాళీ చేయించాల్సిన సమయంలో రెంటుకున్న వారికి ముందే నోటీసులు ఇవ్వాలని వారికి సమయం ఇచ్చి కాళీ చేయించాలని ఆమె తెలిపారు. ఇల్లు అద్దెకిచ్చిన కిరాయి సొమ్మును బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని ఆమె సూచించారు. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన అడిగిన ధృవ పత్రాలు ఇవ్వకపోయినా తమను సంప్రదించాలని క్రైమ్ డిసిపి శిల్పవల్లి తెలియజేశారు.



# గోదావరి నది తీరానికి ఎవరు వెళ్లకుండాబందోబస్తునిర్వహించాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి: మంచిర్యాల్,ఆగస్టు 20.గత వారం రోజుల నుండి జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలోని వాగులు, గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలలోకి ఎవరు వెళ్లకుండా బందోబస్తు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, మండల తహసిల్దార్ రఫతుల్లా, సి. ఐ. ప్రమోద్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భారీ వర్షాల నేపథ్యంలో ప్రజారక్షణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నది తీరాలకు ఎవరు వెళ్లకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజల సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని, అత్యవసర సేవలకు నిమిత్తం 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు, రక్షణ పరికరాలతో సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మండల తహసిల్దార్, సి.ఐ., ఆర్.ఎం.ఓ.లు భీష్మ, శ్రీధర్ లతో కలిసి మాత శిశు ఆసుపత్రిలో వార్డులు, మందుల నిల్వలు, ఐసియు, పిల్లల వార్డు, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి లోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించి అశుభ్రంగా చేసే వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కాలేజ్ రోడ్డులో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, పాత మంచిర్యాలలో నిర్మితమవుతున్న మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేసే విధంగా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
గురువారం21 ఆగస్టు2025

# రాయితీ పై రైతులకు వ్యవసాయ యంత్రాలు

## యాచారం మండల వ్యవసాయ అధికారి రవినాథ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో భాగంగా, వ్యవసాయ యంత్రాలైన బ్యాటరీ, పవర్ పంపులు, కల్టివేటర్లు, కేజ్ వీల్స్, రోటోవేటర్లు, ట్రాక్టర్ తో విత్తనాలు, ఎరువులు వేసే డ్రిల్లు, వ్యవసాయ పనిముట్లు రాయితీ పై ఉన్నాయని ఆయన తెలిపారు.చిన్న, సన్న కారు, ఎస్సీ, ఎస్టి, మహిళ రైతులకు 50 శాతం రాయితీ, ఇతరులకు 40 శాతం రాయితీ లో ఉన్నాయి.అవసరమైన సాగు చేసే రైతుల నుండి దరఖాస్తు పత్రాలు స్వీకరించబడతాయని అన్నారు. కావలసిన రైతులు దరఖాస్తు తో పాటు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ట్రాక్టర్ తో నడిచే పనిముట్లు కు ట్రాక్టర్ ఆర్సి లను జతపరిచి,ఇవ్వాలని కోరారు.

# లింగంధన పల్లెమైసమ్మ గుడికి విద్యుత్ వెలుగులు



షాద్‌నగర్, ఆగస్టు 21 (మన సాక్షి గొంతుక)వందల ఏళ్ల చరిత్ర కలిగిన లింగంధన గ్రామ పల్లెమైసమ్మ గుడి ఇక చీకట్లో కాదు, వెలుగుల్లో బోనాలు జరగనున్నాయి. ఎన్నో ఏళ్లుగా విద్యుత్ దీపాలు లేక బోనాలు కటిక చీకట్లోనే జరగగా, గ్రామ కాంగ్రెస్ నాయకులు సమస్యను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన శంకరన్న ఆదేశాలపై శాశ్వతంగా ఫోల్స్ కేబుల్‌తో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.గ్రామస్థుల కృతజ్ఞతలు,వెంటనే స్పందించి సమస్య పరిష్కరించినందుకు లింగంధన గ్రామ ప్రజలు ఎమ్మెల్యే శంకరర్ కు ధన్యవాదాలు తెలిపారు. పల్లెమైసమ్మ గుడి విద్యుత్ దీపాల కోసం బండెల రాజేందర్ రెడ్డి, దేవులపల్లి నరేందర్ రెడ్డి సంయుక్తంగా 4,000 రూపాయలు,విలువైన విద్యుత్ బల్బులను అందజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న వారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగిళ్ల ప్రతాప్, సీనియర్ నాయకులు పురుషోత్తం, గొడుగు పెద్ద రాములు, గొడుగు గుమ్మడయ్య, బాలరాం, యువ నాయకులు వినయ్, ప్రశాంత్, సత్యం, శేఖర్, శ్రీకాంత్, రామకృష్ణతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# వ్యాపార రంగంలో నాణ్యతతోనే అభివృద్ధి




షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 21(మన సాక్షి గొంతుక)వ్యాపార రంగంలో రాణించాలంటే నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. బుధవారం మొగలిగిద్ద గ్రామానికి చెందిన శివకుమార్ ఏర్పాటు చేసిన మహాలక్ష్మి ఎలక్ట్రికల్ షాప్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అంజయ్య యాదవ్,వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు, నిరంతర సేవ అందించగలిగితేనే వ్యాపారంలో విజయం సాధ్యమని తెలిపారు. పోటీ ప్రపంచంలో నిలబడాలంటే మార్కెట్ డిమాండ్‌ను అంచనా వేస్తూ, వినియోగదారుల అవసరాలకు తగ్గ ఉత్పత్తులను అందించడం అవసరమని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం పట్టణాలకు సమానంగా ఆధునిక షాపులు స్థాపించడం అభినందనీయమని పేర్కొన్నారు.షాప్ నిర్వాహకుడు శివకుమార్‌ను అభినందించిన ఆయన, స్వయం ఉపాధితో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, నేతలు నటరాజ్, బుగ్గకృష్ణ, బాలరాజు, మహేష్, రాము, శివతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మహిళా సమైక్య మహాజన జనరల్ బాడీ సమావేశం



ఆగస్టు 20 మన సాక్షి గొంతుకఆత్మకూర్(యం)మండల మహిళ సమాఖ్య మహాజన సభ – జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది,గత సంవత్సరం మండల సమాఖ్య సాధించిన ప్రగతి మరియు భవిష్యత్ లో చేపట్టబోయే కార్యక్రమాల గూర్చి చర్చించడం జరిగింది,సెర్ప్ అమలు చేస్తున్న అన్ని అజెండా అంశాలపై చర్చించడం జరిగింది,నూతన సంఘాల ఏర్పాటు,దివ్యాంగుల సంఘాల ఏర్పాటు,వయో వృద్ధుల సంఘాల ఏర్పాటు,కిషోర బాలికల సంఘాల ఏర్పాటు పై చర్చించడం జరిగింది,అనంతరం మండల సమాఖ్య నెలవారీ సమావేశం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా గౌరవ అడిషనల్ డిఆర్ డి ఓ జంగా రెడ్డి,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కందుకూరి రేణుక,జిల్లా సమాఖ్య కార్యదర్శి రచ్చ పల్లవి,డిపిఎం ఐబి ప్రభాకర్,డిపిఎం నాన్ ఫామ్ బాలరాజు,ఎస్ ఎన్ ఆర్ఎం రామకృష్ణ,మండల సమాఖ్య ఏపీఎం జి నర్సింహ్మా,మండల సమాఖ్య కార్యదర్శి మాధవి,కోశాధికారి కవిత,సీసీ లు వెంకన్న,భాస్కర్,ఎస్ ఎన్ ఆర్ట్స్ మేనేజర్ సంధ్య,మండల సమాఖ్య స్టాఫ్ చంద్ర స్వామి, మానస,గ్రామ సంఘాల ఓబి లు తదితరులు పాల్గొన్నారు,

# ఐటి విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:ఐటీ విప్లవ పితామహుడు, రాజీవ్ గాంధీ అని ఆధునిక భారత రూపకల్పన కోసం ఆయన విశేషంగా కృషి చేశారని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మంచాల మండల పరిధిలోని ఆరుట్ల నోముల గ్రామాలలో మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షకార్యదర్శులు రావుల భాషయ్య, దాసరమోని రమేష్, నోముల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పల్లాటి రవీందర్ కందకట్ల ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ముందుచూపు వల్లే భారతదేశం ఇప్పుడు ఆర్థిక, సాంకేతిక రంగాల్లో పటిష్టంగా మారిందని, స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్, యువతకు 18 ఏండ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు రాజీవ్ గాంధీ హయాంలో తీసుకున్నవే అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమాల్లో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య ,వల్లూరి ముత్యమయ్య, మోహన్ నాయక్, మాజీ ఎంపీటీసీ పల్లాటి జయానందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజుగౌడ్, పాశం వెంకటేష్, పంబాల బుగ్గరాములు, జైపాల్ రెడ్డి, చెరుకు నర్సింహా, బుట్టి కృష్ణ ,మార లక్ష్మణ్, కంబాలపల్లి బుగ్గరాములు, తలారి కృష్ణ ,పల్లాటి జంగయ్య ,గంట కృష్ణ, రియాజ్ ,కసరమోని జంగయ్య, పల్లాటి బాలయ్య ,ఉడుతల లక్ష్మయ్య, మేగవత్ లక్ష్మా, లచ్చిరెడ్డి, తవిటి యాదగిరి, ఎన్నిదుల మహేష్, ఆర్ల శ్రీకాంత్ ,కసరమోని రాజేష్ యాదవ్ ,ఆరుట్ల యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దాసరమోని అశోక్, నోముల యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మాధరమోని హరీష్, భాస్కర్, రైనా, మంకు ప్రవీణ్, చీరాల జంగయ్య, ఎండి అశ్రఫ్, ప్రశాంత్, రవి ,రమేష్, కావలి కుమార్, సుంకరి దానయ్య తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

ఆగస్టు 20 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎల్ ఎస్ ఫౌండేషన్ లగ్గాల సత్తమ్మ సోమయ్య,శోభ పురుషోత్తం ఆధ్వర్యంలో బుధవారం 52 మంది విద్యార్థిని విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా దాతలు లగ్గాల శోభ పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థి, విద్యార్థినులకు క్రీడా దుస్తులు అందజేయడమే కాకుండా పాఠశాలకు కావాల్సిన సౌకర్యాల కల్పనలో తమ సహాయ సహకారాలు అందజేయనున్నట్లు తెలిపారు, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు,ఈ సందర్భంగా దాతలను గ్రామ యువకులు, పాఠశాల సిబ్బంది సన్మానించారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెండం పురుషోత్తం,గౌడ సంఘం అధ్యక్షులు రాగటి యాదగిరి,ఉపాధ్యాయులు చిన్నం స్వామి,రవి కుమార్,శ్రీనివాసా చారి,అనురాధ,వెంకటేష్,ఫౌండేషన్ సభ్యులు లగ్గాల నరహరి,యువకులు కోల సోమేష్, గాడిపల్లి ఉదయ్ కుమార్,రాగటి స్వామి, జోగు లక్ష్మణ్,రాగటి పరుషారాములు,నరేష్,విఘ్నేష్,నరేష్,మధు,సాయి,శేష గ్రామస్థులు లక్ష్మణ్,అశోక్, వీరస్వామి,స్వామి,తదితరులు పాల్గొన్నారు,

# మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ కి ఘన నివాళులు



ఆగస్టు 20 మన సాక్షి గొంతుక ఆత్మకుర్ (ఎం)మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతదేశ మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు,పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, డైరెక్టర్లు నోముల వెంకట్ రెడ్డి, ఎగిరి యాదగిరి,తాజా మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు తండ శ్రీశైలం, కట్టేకోల హనుమంతు, పంజాల నర్సయ్య,గుండెగాని ఐలయ్య,నాగం లక్ష్మారెడ్డి, దేవరకొండ శ్రీను,ఎద్దు వెంకన్న, రంగ స్వామి,బొంత అంజయ్య,దొంతరబోయిన భాస్కర్,దిగోజు శ్రీను, వెలమకన్నె స్వామి,కొంగరి పరుషరాములు,బద్దుల వెంకన్న,బూడిద శేఖర్,రంగ పరుషరాములు,బొడ శ్రీను, ఎలగందుల మహేష్,చిత్తర్ల అనిల్,గుండెగాని కిరణ్, తొండల అనిల్,దిగోజు సురేంద్ర చారి,రాచమల్ల ప్రసాద్, మనోహర్ లాల్ తదితరులు పాల్గొన్నారు,



# సొంత వ్యాపారమే ఆర్థికాభివృద్ధికి నిజమైన దిక్సూచి

షాద్ నగర్. ఆగస్టు 21 (మన సాక్షి గొంతుక):ఫరూక్‌నగర్ లోని పేదరికం నుండి బయటపడాలంటే సొంత వ్యాపారమే సరైన దారి. ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి వ్యాపారాన్ని మొదలెడితేనే ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుంది" అని ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డి అన్నారు.మొగిలిగిద్ద గ్రామంలో శివ నూతనంగా నెలకొల్పిన మహాలక్ష్మి ఎలక్ట్రికల్, సానిటరీ అండ్ ఇంజనీరింగ్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన... "వ్యాపారంలో ఎత్తుపల్లాలు సహజం. వాటిని ధైర్యంగా ఎదుర్కొని నిలబడితేనే వ్యాపారం విజయవంతం అవుతుంది. పట్టణాల్లో లాగే గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆధునిక వ్యాపార కేంద్రాలు అభివృద్ధి చెందాలి. సొంత వ్యాపారం చేస్తే కుటుంబానికే కాకుండా సమాజానికీ ఉపాధి అవకాశాలు కలుస్తాయి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బాల్ రాజు, గుట్ట రాజు, కందివనం శివ, అన్వారీ రాజు, బుగ్గ కృష్ణ, రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమైక్యత సమగ్రత కోసం కృషిచేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 20:)మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ మాట్లాడుతూ.... స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని నివాళులు అర్పించడం జరిగింది అయన చేసిన సేవలు గుర్తు చేసుకోవడం జరిగింది రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించింది. కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు. దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం ఘనత అతనికే చెందుతుంది. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించాడు. శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశాడు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారు అని మండల నాయకులు గుర్తు చేసుకున్నారు.



# నా చివరి శ్వాస జనం కోసమే



కద్తాల్, ఆగస్టు 21 (మన సాక్షి గొంతుక):"కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు నా శ్వాస ప్రజలకోసమే. అధికారం ఉన్నా లేకపోయినా 24 గంటలు ప్రజా సేవే నా ధ్యేయం" అని మాజీ జెడ్పిటిసి, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు.మంగళవారం కద్తాల్ మండల కేంద్రంలో ఆయన జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అభిమానులు, కార్యకర్తలు భారీ ర్యాలీతో ఆయనను ఊరేగించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం కేక్ కట్ చేసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. బాణసంచా పేల్చి ఉత్సవ వాతావరణం సృష్టించారు."మా మండలంలో ఒకే ఒక్క భరోసా దశరథ్ నాయక్ గారు. ఆయన ఎప్పుడూ మా సమస్యలకు అండగా నిలుస్తారు. అధికారంలో లేకున్నా మమ్మల్ని వదిలిపెట్టరు" అని అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.జన్మదిన సందర్భంగా దశరథ్ నాయక్, మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంపాల్ నాయక్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్‌ను కలసి శుభాకాంక్షలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం, మాజీ వైస్ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, లంబాడి సంఘ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పాల్వాయి గ్రామంలో ఘనంగా శ్రావణమాసం బోనాల జాతర

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు: గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా ఊరదేవతలకు నైవేద్యాలు సమర్పించుకుటకు గ్రామాల్లో మహిళలు అందరూ బోనాలు ఎత్తుకొని డబ్బు వాయిద్యాలతో గ్రామదేవతలకు తమ కోరికలను నెరవేర్చాలని గ్రామంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో పాడి పంటలు సమృద్ధిగా పండాలని గ్రామ దేవతలను వేడుకొని బోనాలను సమర్పించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు యువత డీజే మరియు డప్పు సప్పులకు డాన్సులు వేసుకుంటు నృత్యాలతో బోనాల కార్యక్రమాన్ని అందరు కలిసి విజయవంతం చేశారు.

# సీఎంపై దాడి.. ప్రజాస్వామ్యంపై ప్రత్యక్ష దాడే..!



షాద్‌నగర్, ఆగస్టు 21(మన సాక్షి గొంతుక)ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై జరిగిన దాడి ప్రజాస్వామ్యంపై నేరుగా దాడి చేసినట్టే అని బీజేపీ తెలంగాణ యువ నాయకుడు వంశీ మండిపడ్డారు.ఎన్నికైన ప్రజా ప్రతినిధిని, ముఖ్యంగా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని లక్ష్యంగా చేసుకోవడం దేశ ప్రజాస్వామ్య చరిత్రలో నల్ల అక్షరాలతో మిగిలిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.విభేదాలు చర్చలతో, పార్లమెంట్-అసెంబ్లీల్లో వాదనలతో పరిష్కరించుకోవాలి. కానీ, దాడులు చేసి ప్రజాస్వామ్యాన్ని కించపరచడం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాని విషయం. దాడి వెనుక ఉన్న అసలు కుట్రదారులను వెలికి తీయాలి. నిందితులను కఠినంగా శిక్షించాలి. లేకుంటే ఇది మరొక చెడు నిదర్శనంగా మారుతుంది" అని వంశీ హెచ్చరించారు.ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతుందన్నారు. ప్రజాస్వామ్యం బలహీనపడకుండా ఉండాలంటే ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# శంకర్‌పల్లిలో జడ్ పిహెచ్‌ఎస్ బాలికల, సిక్కుల మహిళలకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీజ్యోతి బీమ్ భరత్ ఆధ్వర్యంలో శానిటరీ ప్యాడ్లు అందజేత



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)ప్రభుత్వ బాలికల పాఠశాలల్లో శానిటరీ ప్యాడ్స్ వెండింగ్ మిషన్ ను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి బీమ్ భరత్ అన్నారు. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో బుధవారం సునీతారావు సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు, 14వ వార్డు సిక్కుల మహిళలకు జిల్లా అధ్యక్షురాలు శ్రీజ్యోతి బీమ్ భరత్ ఆధ్వర్యంలో నారి మహిళా ఆరోగ్య సంకల్పం ప్రియదర్శిని ఉడాన్ సానిటరీ ప్యాడ్లను అందజేశారు. అనంతరం విద్యార్థినులకు సునీతా రావు క్లాస్ రూమ్ లో సైన్స్ కు సంబంధించిన పాఠాలు బోధించారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోని బాలికల పాఠశాలల్లో శానిటరీ ప్యాడ్స్ వెండింగ్ మిషన్స్ పంపిణీ చేస్తామని తెలిపారు.సునీతారావు మాట్లాడుతూజాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 నివేదిక ప్రకారం 15-24 ఏండ్ల మధ్య వయసున్న బాలికలు/ యువతుల్లో సుమారు 32 శాతం మంది రుతుక్రమం సమయంలో వస్త్రాలనే వినియోగిస్తున్నారు. వాటి అపరిశుభ్రత వల్ల గర్భాశయ, మూత్రకోశ సంబంధ ఇన్ఫెక్షన్లు వస్తున్నాయని వైద్యనిపుణులు చెప్తున్నారు. కొన్నిసార్లు తీవ్ర రక్తస్రావం అయినప్పుడు లీకేజీ అయ్యి విద్యార్థినులు మనోవేదనకు గురవుతున్నారు. దీంతో రుతుక్రమ సమయంలో కొందరు విద్యార్థులు తరగతులకు హాజరు కావడం లేదని నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అందించే ఈ కిట్లు ఎంతగానో ఉపయోగపడతాయని నిపుణులు పేర్కొంటున్నారు. రుతుక్రమ సమయంలో పరిశుభ్రతతోపాటు వారు ఆరోగ్యంగా ఉండి చదువుపై ఎక్కువ శ్రద్ధ పెడతారని, హాజరు శాతం కూడా పెరిగేందుకు సహాయపడుతుందని తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థులతో కలిసి సునీతారావు, శ్రీజ్యోతి బీమ్ భరత్ మధ్యాహ్న భోజనంలో పాల్గొని, విద్యార్థులతో కలిసి, కూర్చొని, స్వయంగా విద్యార్థులకు తినిపించి భోజనం చేశారు.14వ వార్డు సిక్కుల కాలనీలో వారు పర్యటించి, రోడ్లను స్వయంగా పరిశీలించారు. వారి సమస్యలను తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను లేనివారికి త్వరలోనే అందజేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ పద్మజ, ఫిజికల్ డైరెక్టర్ అరుంధతి నియోజకవర్గ, మండల, మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వినాయక చవితి ముగిసేవరకు డీజేల కు అనుమతి లేదు

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, ఆగస్టు 20.ఈ నెల 27న,వినాయక చవితి పండగను పురస్కరించుకొని వినాయకుడి ప్రతిస్టాపణ చేసిన రోజు నుండి నిమజ్జనం పూర్తి అయ్యేవరకు భక్తులందరు శాంతియుతంగా ప్రశాంతమైన వాతావరణంలో పండగ జరుపుకోవాలని పట్టణ ప్రజలకు ఎస్సై రాజశేఖర్ విజ్ఞప్తి చేసారు.ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ ఎస్సై పట్టణంలో గల (డీజే) నిర్వహకులకు పోలీస్ స్టేషన్ లో అవగహన కార్యక్రమం చేపట్టి వారందరితో మాట్లాడి, వినాయక చవితి పండగకు మండపాల వద్ద నిమజ్జన సమయంలో ఊరేగింపులో డీజే అనుమతి లేదని, వినాయక మండపం లేదా నిమజ్జన ఊరేగింపులో ఎట్టిపరిస్థితుల్లో డీజే ను పెట్టవద్దని తెలిపారు. ఎవరైనా ఉత్తర్వులు అతిక్రమించి డీజే లు పెట్టినట్లయితే వారి మీద చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజశేఖర్ హెచ్చరించారు.



# మహేశ్వరంలో ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహణ

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 20:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కేంద్రంలో..కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో బుధవారం "ఉల్లాస్" ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి కోర్సు సమన్వయకర్త మరియు మండల విద్యాధికారి శ్రీ కస్నా నాయక్ అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమానికి అతిథిగా ఎంపీడీఓ శైలజా రెడ్డి , మండల సహాయక ప్రాజెక్ట్ మేనేజర్ (ఏపిఎం) సంతోష్, హాజరయ్యారు. సమావేశంలో ఉపాధ్యాయులు, వివో ఏ లు పాల్గొన్నారు.

వయోజన విద్యను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ అక్షరాస్యత సమాజ అభివృద్ధికి పునాది అని, వయోజన విద్య ద్వారా ఆర్థిక%-%సామాజిక స్థితిగతులు మెరుగుపడతాయని వివరించారు. "ఉల్లాస్" కార్యక్రమం పెద్దల్లో విద్యపై ఆసక్తి పెంచి, వారిని సజాగ్రత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

ఎంపీడీఓ శైలజా రెడ్డి మాట్లాడుతూ....గ్రామీణ ప్రాంతాల్లో వయోజన విద్యను ప్రోత్సహించడం ద్వారా సాక్షర సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అలాగే, అక్షరాస్యత ప్రతి కుటుంబం అభివృద్ధికి దారి చూపే కాంతి అని అన్నారు.కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ వివల్ ఆనంద్ కుమార్, మరియు పి మహేష్, శిక్షణా సదస్సును నిర్వహించారు. చివరగా పాల్గొన్న ఉపాధ్యాయులు, సిబ్బంది తమ అనుభవాలను పంచుకోగా,విద్యా శాఖ అధికారులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# బోనకల్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన డిపిఓ




మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండల కేంద్రంలో పర్యటించిన ఖమ్మం జిల్లా పంచాయతీ అధికారి ఆర్ ఎస్ ఆశాలత. డిపిఓ వెంబడి ఎంపీ ఓ సుబ్రహ్మణ్య శాస్త్రి, కోలా రాజేశ్వరి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు.అందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారురాలైన మంద రామలక్ష్మి భర్త అశోక్కు పలు సూచనలు చేశారు.ప్రభుత్వం నిర్దేశించిన మార్గాలలో ఇల్లు నిర్మించుకోవాలని,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఇటుక ఇనుము ప్రభుత్వం నిర్దేశించిన రేట్లు మాత్రమే అదనంగా ఒక రూపాయి తీసుకున్న సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఎంపీఓ సుబ్రహ్మణ్య శాస్త్రి,గ్రామ కార్యదర్శి కోల రాజేశ్వరికి తెలియజేశారు.గ్రామ కార్యదర్శి కోలా రాజేశ్వరి వివరణ ఇస్తూ బోనకల్ కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు 31 శాంక్షన్ అయ్యాయని, అందులో 9 బేస్మెంట్ లెవెల్ కంప్లీట్ చేశారని ఎంపీ ఓ సుబ్రహ్మణ్య శాస్త్రి,పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి తెలిపారు.అధికారుల వెంబడి మంద నాగరాజు,ఎస్.కె దస్తగిరి పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం పరితపించిన నాయకులు రాజీవ్ గాంధీ



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల కేంద్రంలో భారత రత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు పాల్గొని స్థానిక నాయకులతో కలసి భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు, పేషెంట్లకు పండ్లు బ్రెడ్లు అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ అతిచిన్న వయసులో మన దేశానికి ప్రధాని కావడం గర్వకారణమని ఆయన అన్నారు.ఐటీ రంగానికి పునాది వేసి ఐటీ రంగములో దేశములో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి ఐటీ రంగానికి వన్నె తెచ్చిన మహా నాయకులు రాజీవ్ గాంధీ.పేద ప్రజల కొరకు పరితపించే వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. అయన ఆశయ సాధన కోసం మన మందరము కృషి చేయాలని, ఇందిరమ్మ రాజ్యములో రాష్ట్రములో ప్రజా ప్రభుత్వం లో ప్రజా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అందరికి న్యాయం జరిగేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమములో ఏఎంసీ డైరెక్టర్ గులాం అక్బర్, డీసీసీ అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్ ,డీసీసీ కార్యదర్శి ఉప్పల భాస్కర్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే శ్రీశైలం, బి.సి. సెల్ మండల ప్రెసిడెంట్ వరికుప్పల తిరుమలేష్,మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పాశం జయప్రకాశ్ ,యువజన నాయకుడు దొంతమోని శ్రీకాంత్ గౌడ్ , యాచారం గ్రామాశాఖ అధ్యక్షుడు రెడ్డి వెంకట్ రెడ్డి , కొత్తపల్లి గ్రామా ప్రెసిడెంట్ రన్ని భాయ్ , చౌదర్ పల్లి గ్రామా అధ్యక్షుడు శ్రీశైలం , నాయకులు ముచ్చర్ల యాదగిరి , వెంకటేష్ ,జంగయ్య ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీ సీఎంపై దాడి.. ప్రజాస్వామ్యంపై దాడి....



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 20 దేశ రాజధాని ఢిల్లీ సీఎం రేఖాగుప్తాపై దాడిని తెలంగాణ రాష్ట్రం బిసి కార్యదర్శి.. జి విజయ్ కుమార్‌లి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన చాలా దురదృష్టకరమన్నారు. ఒక ప్రజాస్వామ్య దేశంలో ముఖ్యమంత్రి వంటి ప్రజా ప్రతినిధిపై ఇలాంటి ఘోరమైన దాడులు జరగడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో విభేదాలు చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి కాని అఘాయిత్యాలకు పాల్పడటం తగదు. ముఖ్యమంత్రిపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్లే. ఇలాంటి చర్యలు అంగీకారయోగ్యం కావు. దాడి వెనుక ఉన్న అసలు కారణాలు తక్షణమే వెలుగులోకి తేవాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని మరియు పోలీసు విభాగాన్ని డిమాండ్ చేశారు.

## మరకత శివాలయంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు పూజలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)శంకర్‌పల్లి మండల చందిప్ప గ్రామంలో వెలిసిన 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో బుధవారం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి లు సునీత రావును స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు శ్రీజ్యోతి బీమ్ భరత్, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.



## బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న చిగిరింత పారిజాత నరసింహారెడ్డి

(మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 20:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బాలుపుర్ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బడంగ్ పేట్ లో న్యూ మధురాపురి కాలనీ లోని శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి నాయకులు నవారు మల్లారెడ్డి, ఎదుల్ల ప్రతాప్ రెడ్డి, నవీన్ రెడ్డి, వినోద్ నాయక్, పోరెడ్డి సురేందర్ రెడ్డి తదితరులు

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి




తిరుమలయపాలెం ఆగష్టు 20 మన సాక్షి గొంతుకతిరుమలయపాలెం మండల కేంద్రంలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కి వినతి అందజేశారు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో రాత్రి వేళలో వీధిలైట్లు వెలగకు ఇబ్బంది పడుతున్నారని సైడ్ డ్రైన్స్ మురుగు కాలువలు తీయాలని వర్షం వస్తే నీళ్లు ఆగి గుంటలో నిలిచిపోతున్నాయని ఆర్ అండ్ బి రోడ్ నుంచి సబ్ స్టేషన్ లోకి వెళ్లే దారి, పక్కన దారిలో రోడ్డు గుంటల బడి బురద మయంగా మారిందని అటువైపు నడిచే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణ గురవుతున్న భూములను కాపాడాలని బ్లీచింగ్ చెల్లి దోమల మందు కొట్టి నివారించాలని వ్యాధుల నుండి ప్రజలను రక్షించాలని మండల కేంద్రం సెంటర్లో హైమాస్ లైట్ ఏర్పాటు చేయాలని వీధిలైట్లు లేక రాత్రి వేళల్లో రోడ్లమీద యాక్సిడెంట్లు జరుగుతున్నాయని గ్రామ సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనియెడల భవిష్యత్తులో ఆందోళన నిర్వహిస్తామని వారు అన్నారు ఒక కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ మండల కేంద్రంలో రాత్రి వేళల్లో పెద్ద లైట్లు హైమాస్ లైట్ లేవపోవడం వల్ల చీకటిగా ఉంటూ డ్యూటీలో వచ్చేటువంటి హాస్పిటల్స్ సిబ్బంది మరియు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సెంటర్లో పెద్దలైట్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు సెంట్రల్ లైటింగ్ కోసం అనేకసార్లు డిమాండ్ చేస్తున్న పరిష్కారం కావటం లేదని పబ్లిక్ టాయిలెట్ మంజూరైనప్పటికీ వాటిని నిర్మించకపోవడం న్యాయమని ఒక సమస్యలు పరిష్కారంగా పోతే భవిష్యత్తులో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి నెరుసుల వెంకటేష్ మద్దినేని శ్రీనివాస్ విప్పల నవీన్ కొమ్ము నాగేశ్వరరావు బొజ్జ ముత్తయ్య నేలమడుగు పుల్లయ్య పోలే బోయిన ముత్తయ్య స్వాతిముత్యం తదితరులు పాల్గొన్నారు

# ఆధునిక భారతదేశానికి బీజం వేసిన దార్శనికుడు రాజీవ్ గాంధీ



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్‌స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక భారతదేశానికి బీజం వేసిన దార్శనిక నాయకుడి నాయకత్వంలో భారతదేశం సాంకేతిక పరిజ్ఞానంలో గణనీయమైన పురోగతి సాధించిందన్నారు.టెలికాం విప్లవం ద్వారా గ్రామీణ భారతదేశాన్ని ప్రపంచంతో అనుసంధానం చేసిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ అని ఆయన కొనియాడారు. కంప్యూటరీకరణను ప్రోత్సహించి భారతదేశాన్ని సమాచార యుగంలోకి నడిపించారని ఆయన తెలిపారు.పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి,స్థానిక స్వపరిపాలనకు ఊతమిచ్చారన్నారు.విద్యా రంగంలో సంస్కరణలు చేపట్టి యువతకు కొత్త అవకాశాలు సృష్టించడంతో పాటుమహిళా సాధికారత కోసం ఆయన చేసిన కృషి సమాజంలో సానుకూల మార్పులు తెచ్చిందని ఆయన చెప్పారు.రాజీవ్ గాంధీ దేశ సేవ కోసం చేసిన త్యాగం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు,పాటిబండ్ల సత్యంబాబు,నిడమనూరు వంశీకృష్ణ,పత్తేపరపు సంగయ్య, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్,బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య,పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ, ఆత్మ కమిటీ డైరెక్టర్ అల్లాడి గోపాలరావు,పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు,బండారు నరసింహారావు,బొల్లెద్దు రాజేంద్ర, మైలవరపు చక్రి,నూర్ మొహమ్మద్,మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి రహీం,ఊట్ల రాంబాబు,ఎస్ వి వి నాయుడు,తన్నీరు రామకృష్ణ మొదలగు వారు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 20 మెదక్ జిల్లా చేగుంట గ్రామానికి చెందిన కర్ని నర్సింలు కుమారుడు కర్నే నాగరాజు,వివాహం చేగుంట మండల్ వడియారం గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన అయిత పరంజ్యోతి , ఈ కార్యక్రమంలో సిరిగోజి సత్యనారాయణ, తలారి లింగం, ఎర్ర యాదగిరి, సిరిగోజి స్టాలిన్ నర్సింలు, గ్రామపంచాయతీ అటెండర్ స్వామి, ఎర్ర నాగులు,కర్నే బాబు, కొండ ప్రసాద్, సోమ కిషన్, మాసుల కిషోర్ , తదితరులు పాల్గొన్నారు,




## స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతివేడుకలు

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 20 మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ కి నివాళులర్పించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మెదక్ జిల్లా నాయకులు రజనకు ప్రవీణ్ కుమార్, ఈ కార్యక్రమంలో రజనకు ప్రవీణ్ కుమార్ తో పాటు వడియారం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ పరమేష్, బుడ్డ భాగ్యరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి జూకంటి రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది టీఆర్ఎస్ పార్టీ

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 20మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం గ్రామంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మంత్రి మాట్లాడుతూ మన ప్రభుత్వం ఎంత మంచి పని చేస్తున్నది ఇంత ఘోరంగా ఉన్నా ప్పటికీ కూడా ఎనిమిది లక్షల కోట్ల అప్పుకి నెలకు 5000 కోట్ల రూపాయలుమీతి కట్టడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని నియోజకవర్గాలలో 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగినది. టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు రాష్ట్రంలో సుమారు 12లక్షల రేషన్ కార్డులు ఇస్తున్నాం. ఎవరికి అయితే అరత ఉంటుందో వారికి తప్పక వస్తుంది కార్డు . ప్రజలకు మేలు కావాలి అంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్య%శీ% టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పులు కుక్కలుగా మార్చింది. మాట ప్రకారమే ఇంద్రమ్మ ఇండ్ల కోరిక నిర్వహిస్తున్నం.కాంగ్రెస్ హయంలో 400 ఉన్న గ్యాస్ 900 లకు తోసుకెళ్లిన ఘనత బీజేపీదే ఉచిత విద్య,వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం,9 వేల కోట్లతో సన్నబియ్యంకి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంబి ఆర్ ఎస్ ప్రభుత్వం కమిషన్ లకె తప్ప అభివృద్ధి కోసం ఆలోచించ లేదు.బి ఆర్ ఎస్ పార్టీ వాళ్ళ కుటుంబ అభివృద్ధి కోసమే తప్ప ప్రజల కోసం పనిచేయలేదు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డ్స్ అందచేస్తాం.మెగా మెగా ప్రాజెక్ట్స్ ఇచ్చి కమిషన్లు తీసుకొని ఫామ్ హౌస్ లు కట్టుకున్నారుబి ఆర్ ఎస్ అన్న చెల్లి ఆస్తుల గోడవలు పెట్టుకుంటుఉండటంతో పార్టీ గ్రాఫ్ మొత్తం పడిపోయింది.బిజెపి ఇచ్చిన మాట ఏది కూడా నిలబెట్టుకోలేదుబి ఆర్ ఎస్ కు బిజెపి తో పోటీ లేదు కాంగ్రెస్ తోనే ఉంది కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త క్రమశిక్షణ తో పని చేసి కృషి చేయాస్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి తో పాటు పిసిసి వైస్ ప్రెసిడెంట్ శ్రావణ్ కుమార్ రెడ్డి వివిధ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ నాయకులు పాల్గొనడం జరిగింది.

## నూతన సంస్కరణలకు మారుపేరు రాజీవ్ గాంధీ



మన సాక్షి గొంతుక న్యూస్ మధిర ప్రతినిధి మంద అశోక్‌బోనకల్ మండల కేంద్రంలోభారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి ఆధ్వర్యంలో పలు స్మారక,సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ముందుగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ స్మారక సభను నిర్వహించి,రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్, నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి రమా చేబ్రోలు పాల్గొన్నారు.అనంతరం రాజీవ్ మహావృక్షం పేరిట స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో మొక్కలను నాటారు.అనంతరం రాజీవ్ యువనేస్తం పేరిట స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన మరియు వకృతం డిబేట్ కార్యక్రమాలు నిర్వహించి బహుమతి ప్రధానోత్సవంతో అభినందన సర్టిఫికెట్లను అందించారు.ఈ సందర్భంగా బీపీ నాయక్,రమాలుమాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశ అనేక నూతన సంస్కరణలకు మారుపేరని,వారి హయాంలోనే సమాచార సాంకేతికత మరియు టెలికాన్ విప్లవాన్ని,సరికొత్త విదేశాంగ విధానం మరియు శాంతి ఒప్పందాలను,పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసిన విధానాన్ని,నూతన ఆర్థిక సంస్కరణలను ప్రోత్సహించి బ్యాంకింగ్ రంగంలో కంప్యూటర్ ప్రోత్సహించారని,నూతన విద్యా సంస్కరణలో తీసుకొచ్చి నవోదయ విద్యాలయాల స్థాపనను గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్యను రాజీవ్ గాంధీ అందించారని అన్నారు.అలాగే పర్యావరణ పరిరక్షణ సైన్స్ అండ్ టెక్నాలజీ అన్ని రంగాల్లో భారతదేశాన్ని అగ్రగామిగా రాజీవ్ గాంధీ నిలబెట్టారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గాంధీపథం నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమరేసి ప్రమీల,శివాలయ ఆలయ కమిటీ చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరీదు శ్రీనివాసరావు,యార్లగడ్డ కృష్ణయ్య, రామాచారి,మాజీ వార్డు సభ్యురాలు అంతోటి జయకుమారి,అన్నేపాక అరుణ్ ,గ్రామశాఖ ఉపాధ్యక్షులు బానోతు జ్వాలా, ప్రధాన కార్యదర్శి గుగులోతు వేణు, భూక్యా రమేష్ నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరమర్శించి తక్షణ సహాయం అందించిన అడిషనల్ కలెక్టర్ లత



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగష్టు 20 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల రూరల్ మండలం లోని తారక రామ నగర్ వార్డుకు చెందిన మూడు కుటుంబలలో 2025 ఆగస్టు 17న మహా రాష్ట్రలో గల ఉద్ గిరి ప్రాంతములో బంధువుల ఇంటికి శుభకార్యంనకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో సమీపంలో గల డ్యాం గేట్లు ఎత్తడం వలన వీరు ప్రయాణిస్తున్న అట్టి కారు నీటి ప్రవాహంలో కొట్టుక పోయి, కారులో ప్రయాణిస్తున్న ఆరుగురిలో టీ ఆర్ నగర్ చెందిన ముగ్గురు గల్లంతు అయి మరణించిన బాధిత కుటుంబాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ లత పరమర్శించి తక్షణ సహాయం ప్రతి కుటుంబానికి మూడు వేల రూపాయలు, నిత్య అవసరం సరుకులు అందజేయడం జరిగినదని తెలిపారు.ప్రభుత్వ సహాయం ఎక్స్ గ్రేషియా నిమిత్తం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెల్పినారు. ఈ కార్యక్రమము లో అడిషనల్ కలెక్టర్ లత,

## మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి ని కలిసిన వడియారం కాంగ్రెస్ నాయకులు



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 20 చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పి సి సి వైస్ ప్రెసిడెంట్ శ్రవణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి వివేక్ వెంకటస్వామి ని కలవడం జరిగినది. వడియారం గ్రామంలో ఉన్న సమస్యల గురించి వారికి చెప్పడం జరిగినది.ఎస్సీ కమిటీ హాల్ గురించి లెటర్ ఇవ్వగా దాన్ని మంత్రి తీసుకొని తప్పకుండా మంజూరు చేయిస్తాఅన్నారు మీ గ్రామ సమస్యలు అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బి స్కీ రామచంద్రారెడ్డి, బొల్లి రాజు, దుర్గం వెంకటి,గ్రామ నాయకులు పాల్గొనడం జరిగినది.



## 50 కేజీల బియ్యం వితరణ


మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన భారాస సీనియర్ కార్యకర్త గోనెల బొందులు గారు పరమపధించగా విషయం తెలుసుకున్న గ్రామ సీనియర్ నాయకుడు కొండబోయిన రాజు యాదవ్ మానవతా దృక్పథంతో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు తెలుసుకొని వారికి అండగా నిలుస్తూ 50 కిలోల బియ్యాన్ని వితరణ వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కిషన్,మాజీ వార్డు మెంబర్ ఆకుల శ్రవణ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## గణేష్ నవరాత్రుల సన్నిహక సమావేశం

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు సూచించారు. బుధవారం యాచారం మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్ లో సీఐ నందీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గణేష్ మండపాల సభ్యులతో ఆర్గనైజర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ... మండలంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకునే వారు ఆన్లైన్లో పోలీస్ విభాగం ద్వారా అనుమతి పొందాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజూ పెట్రోలింగ్ సిబ్బంది పర్యవేక్షణ ఉంటుందన్నారు. మండపాల వద్ద కరెంటును వాడే విషయంలో ప్రమాదాలు చాలావరకు జరుగుతున్నాయి. వాటిని ముందుగా కరెంటు డిపార్ట్మెంట్ సహాయం తీసుకోవాలని అన్నారు. క్వాలిటీ వైర్లను వాడాలని తెలిపారు. మండపం వద్ద అఖండ జ్యోతి పెట్టేముందు బియ్యం, ఇసుక, ఇరువైపులా ఉంచి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు . గణేష్ మండపాల వద్ద మైకులు, డీజేలు సౌండ్లు ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అన్నారు. ఫ్లెక్సీలు పెడితే వాటి వల్ల ఎలాంటి గొడవలు జరిగిన ఫ్లెక్సీ పెట్టిన వారే బాధ్యతులు అవుతారని అన్నారు. మండపం లోపల కరెంటు ఫిట్టింగ్ చేసేముందు బైండింగ్ వైర్లు వాడకుండా, ప్లాస్టిక్, సుత్తిలి లాంటి వస్తువులు వాడాలని గుర్తు చేశారు. మండపంలోసీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ఎంతో ఉత్తమమైనదని, 100 మంది చేసే పని ఒక సీసీ కెమెరా చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధారాణి, ఎంపీఓ శ్రీలత, గ్రీన్ ఫార్మాసిటీ సీఐ సత్యనారాయణ, ఎస్సైలు మధు, సత్యనారాయణ,డిప్యూటీ తహశీల్దార్ కీర్తి సాగర్ , విద్యుత్ శాఖ నుంచి చారి,వివిధ గ్రామాల వినాయక కమిటీల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి వర్యులు పసుపులేటి బ్రహ్మయ్య వర్ధంతి ... జయప్రదం చేయండి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 20 హైదరాబాద్ పసుపులేటి బ్రహ్మయ్య ఉభయ తెలుగు రాష్ట్రాలలో చాలా సుపరిచితమైన పేరు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా , రెండు పర్యాయాలు శాసన సభ్యునిగా బాధ్యతలు నిర్వహించారు. బ్రహ్మయ్య జీవితాంతం స్ఫూర్తిధాయకమైన, ఆదర్శవంతమైన జీవితం గడపడం గమనార్హం. ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గంలోని నందలూరు మండలం నందలి పొత్తపి అనే కు గ్రామంలో పసుపులేటి వీరయ్య, సుబ్బమ్మ అనే దంపతులకు సాధారణ వ్యవసాయ కుటుంబంలో జనవరి 13 వ తేదీ 1956 లో బ్రహ్మయ్య జన్మించారు. బ్రహ్మయ్య జన్మించిన కేవలం రెండు సంవత్సరాలకే వారి తండ్రి స్వర్గస్తులయ్యారు. అప్పటి నుంచి బ్రహ్మయ్య ను వారి తల్లి పెంచి పెద్ద చేసి విద్యాబుద్ధులు నేర్పింది. బ్రహ్మయ్య గ్రాడ్యుయేషన్ అయిన వెంటనే కడపలోని సవాని అనే ట్రాన్స్ పోర్ట్ కంపెనీలో సాధారణ ఉద్యోగిగా తన జీవితాన్ని ప్రారంభించారు.ఉద్యోగం చేసుకుంటూనే మైనింగ్ వ్యాపారంలోకి ప్రవేశించి రాతినారను సరఫరా చేయడం ప్రారంభించారు. వ్యాపార రంగంలోకి ప్రవేశించిన ఆనతి కాలంలోనే పులివెందుల నియోజక వర్గంలో ఆజ్ బెస్టాస్ మైన్స్ (రాతినార) ను లీజుకుతీసుకున్నారు. మైన్స్ కు అనుభందంగా కడప సమీపంలోని భాకరాపేట వద్ద పల్వరైజింగ్ మిల్లును ఏర్పాటు చేశారు. ట్రాన్స్ పోర్ట్ కొరకూ అనేక వాహనాలు స్వయంగా కొన్నారు. అదేసమయంలో ఇంతింతై వటుడింతై అనే విధంగా ఆంధ్రా ఆజ్ బెస్టాస్ అనే కంపెనీ పేరుతో ఒక వ్యాపార సామ్రాజ్యాన్ని నెలకొల్పి వందలాధి మందికి వివిధ రకాల ఉపాధి, ఉద్యోగాలు కల్పించారు.

## గురుకుల కళాశాలను తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు: గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గల మైనార్టీ గురుకుల బాలుర కళాశాలలో మండల ప్రత్యేక అధికారి సుభాషిని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలోని స్టోర్ రూమ్ కిచెన్ రూమ్ డార్మెటరీ తరగతి గదులు మరుగుదొడ్లను రిజిస్టర్ లను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. కళాశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో విజయభాస్కర్, కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఫరూక్, డిప్యూటీ వార్డెన్ సయ్యద్ మియా, నర్సింగ్ ఆఫీసర్ శ్రీనయ్య, అధ్యాపకులు ఉన్నారు.

## హెూంగార్డు ఉపేందర్ చికిత్సకై లక్ష రూపాయలు అందజేసిన పోలీస్ స్టేషన్ సిబ్బంది



తిరుమలాయపాలెం ఆగస్టు 20 (మన సాక్షి గొంతుక) ఇటీవల తిరుమలాయపాలెం హెచ్ పి పెట్రోల్ బంకు సమీపంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదులో చికిత్స పొందుతున్న గుగులోత్ ఉపేందర్ హెూంగార్డు డ్రైవర్ కు తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బంది వైద్య ఖర్చుల నిమిత్తం తిరుమలాయపాలెం ఎస్ ఐ కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో ఇంటిలిజెన్స్ ఏఎస్ఐ నరసింహారెడ్డి కానిస్టేబుల్ వీరస్వామి హైదరాబాద్ యశోద ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి వైద్య చికిత్స కొరకు ఒక లక్ష రూపాయలు నగదు అందజేశారు ఈ సందర్భంగా ఉపేందర్ సతీమణి తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు



## గురు నానక్ విద్య సంస్థలలో ఘనంగా జరిగిన ఒరియెంటేషన్ కార్యక్రమం



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:హైదరాబాద్, ఆగస్ట్ 20, 2025 ం గురు నానక్ విద్యాసంస్థలలో 2025%–%26 విద్యా సంవత్సరానికి సంబంధించి కొత్త విద్యార్థుల కోసం ఒరియెంటేషన్ కార్యక్రమం నూతన విద్యార్థులు ,వారి తల్లి తండ్రుల సమక్షంలో బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థుల జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించడంతోపాటు, సంస్థ యొక్క విలువలు, దృష్టికోణం, విద్యా సంస్కృతిని వారికి పరిచయం చేసింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అతిథులుగా ప్రయాగ్ కన్స్యూమర్ కేర్ సంస్థలో చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్గా పనిచేస్తున్న కృతివాసన్ ఎస్, నోబుల్ 'క్యూ' కంపెనీ జనరల్ మేనేజర్ శ్రీ సురేష్ పెరుగు, ఉన్ని కృష్ణన్, సైంటిస్ట్ ఆర్ సి ఐ డి ఆర్ డి ఓ , హాజరయ్యారు. వారి విస్తృత పరిశ్రమ అనుభవం ఆధారంగా వారు విద్యార్థులకు ప్రేరణాత్మకంగా ప్రసంగిస్తూ, ఉన్నత లక్ష్యాలు పెట్టుకోవాలని, నిరంతర విద్య మరియు ఆవిష్కరణపై దృష్టి పెట్టాలని సూచించారు. గురు నానక్ విద్య సంస్థల వైస్ చైర్మన్ గురు నానక్ యూనివర్సిటీ చాన్సలర్, సర్దార్ గగన్దీప్ సింగ్ కోహ్లీ అధ్యక్షత వహించి, ఆయన విద్యార్థులను హృదయపూర్వకంగా ఆహ్వానిస్తూ, సమగ్ర విద్యను అందించడంలో సంస్థ తీసుకుంటున్న కృషిని వివరించారు.గురు నానక్ ఇన్స్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ గురు నానక్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డా. హెచ్.ఎస్. సైనీ విద్యా ప్రణాళిక, పరిశోధన అవకాశాలు, విద్యార్థుల అభ్యున్నతికి సంస్థ చేపట్టిన కార్యక్రమాలపై విశ్లేషణాత్మకంగా ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో డా. ఎస్ శ్రీనాథ రెడ్డి, డైరెక్టర్, గ్నిటీసీ, డా. సంజీవ్ శ్రీవాస్తవ, డైరెక్టర్, జి ఎన్ ఐ టి డా. పి. పార్థసారధి, జాయింట్ డైరెక్టర్డా. కె. వెంకట రావు, ప్రిన్సిపల్,డా. రిషి సయాల్, అసోసియేట్ డైరెక్టర్డా. ఎస్.వి. రంగనాయకులు, డీన్ ఆర్ అండ్ ,అసిస్టెంట్ డైరెక్టర్ డా. కేదార్నాథ్, డా. భాస్కర్ , శ్రీమతి విజయలక్ష్మి, మొదటి సంవత్సరం కోఆర్డినేటర్లు, శ్రీ వినయ్ చోప్రా, డైరెక్టర్ %–% ప్లేస్మెంట్స్ మరియు హెడ్ %–% కార్పొరేట్ రిలేషన్స్కర్నల్ (రిటైర్డ్) జోయన్తా సర్కార్, జీఎం అడ్మిన్, ఇతర విభాగ అధిపతులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇక నుండి యూరియా కొరతలు ఉండవు



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 20రాష్ట్రానికి కేంద్రం నుండి కేటాయించబడిన యూరియా ప్రతి సంవత్సరం లాగానే,ఈ సంవత్సరం కూడా కేటాయించడం జరిగింది. కానీ కొద్దిమంది దళారులు, వ్యక్తులు కావాలని యూరియా అందుబాటులో లేదని తప్పుడు ప్రచారం చేస్తూ, కృత్రిమ కొరత సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు. తత్ఫలితంగా వచ్చేనెల కావలసిన యూరియా కూడా ఇప్పుడే కొని పెట్టుకుందాం అనే ఆలోచనతో కృత్రిమ కొరత ఏర్పడుతుంది. కావున సెప్టెంబర్ నెలలో కావలసిన యూరియా కేంద్రం నుంచి కచ్చితంగా, ఆ నెలలో సరఫరా చేయడం జరుగుతుంది.కావున అనవసరంగా దొరకదేమో అనే భయంతో రైతులు ఇప్పుడే కొని పెట్టుకోవడం వలన, యూరియాకు కృత్రిమ కొరత ఏర్పడుతుంది. కావున రైతులు వచ్చే నెల అనగా సెప్టెంబర్ నెల అవసరం కోసం, వచ్చే నెల లోనే కచ్చితంగా యూరియా సరఫరా ఉంటుంది, కావున రైతులు యూరియా కోసం ఎలాంటి ఆందోళన పడవలసిన అవసరం లేదని చేగుంట మండల తాసిల్దార్ మరియు చేగుంట మండల వ్యవసాయ అధికారి,పత్రికముకంగా తెలియజేసినారు. అలాగే ఎవరైనా కావాలని యూరియాని కృత్రిమ కొరత సృష్టించినట్లయితె ,కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. అలాగే రైతులు యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడుకోవచ్చని రైతులకి తెలియజేయడం జరిగింది . మోతాదుకు మించి యూరియా వాడిన దాని ఫలితాలు ఉండవని, తెగుళ్ల వచ్చే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ అధికారి హరిప్రసాద్, తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీకాంత్,మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్, ఆర్ ఐ జై భారత్ రెడ్డి,మరియు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



## అభివృద్ధి కార్యక్రమాలపురోగతి.

మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//సంక్షేమ పథకాలు %–% డబుల్ బెడ్రూం ఇళు ్లు, ఆర్థికంగా బలహీన వర్గాల కోసం ఆర్థిక సహాయం, రైతు రుణ మాఫీ, పంటల నష్టపరిహారం, విద్యార్థులకు స్కాలర్షిప్స్, మైనారిటీ %ඎ% మహిళల అభివృద్ధి పథకాల అమలు.రాబోయే ప్రణాళికలు %–% యువత ఉపాధి అవకాశాలు, చిన్న %ඎ% మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం, రైతు బజార్ల విస్తరణ, ఆరోగ్య రంగంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటు.పార్టీ బలోపేతం %–% గ్రామ, మండల స్థాయిలో పార్టీ శ్రేణులను బలోపేతం చేయడం, ప్రజల సమస్యలను నేరుగా వినిపించేలా వ్యవస్థను బలోపేతం చేయడం.ఈ సమావేశంలో జిల్లా స్థాయి అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సంక్షేమ పథకాలు, భవిష్యత్ ప్రణాళికలు ఈమరియు పార్టీ బలోపేతంపై సమగ్ర చర్చ జరిగింది..

## ఘనంగా టీజేయు వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జిల్లా కేంద్రంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో టీజేయు వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రమేష్ యాదవ్మాట్లాడుతూ సమాజంలో ఉన్నత విలువలకు విలువను ఇస్తూ మునుముందు జర్నలిజంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్,ఉపాధ్యక్షులు సాంబయ్య రాజు,కోశాధికారి నవీన్ చారి,సహాయ కార్యదర్శులు అఫ్రోజు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.